కొనసాగుతున్న 'పది' పరీక్షలు

ఐదో రోజు 99.92 శాతం మంది విద్యార్థులు హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 28 : పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం జిల్లాలో ప్రశాంతంగా కొనసాగాయి. ఐదో రోజు జిల్లాలోని 41 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6238 మంది హాజరుకావాల్సి ఉండగా, 6233 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో ఎం రమేశ్ తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 99.92 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. జిల్లాలోని రఘునాథపల్లి మండల నిడిగొండ జడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని డీఈవో రమేశ్, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టీ రవి కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా రెండు ఫ్లయ్యింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

మృతురాలి కుటుంబానికి రాజయ్య పరామర్శ

రఘునాథపల్లి, మార్చి 28: మండల కేంద్రానికి చెందిన నమస్తేతెలంగాణ పత్రిక విలేకరి కస్తూరి వేణుగోపాల్‌రావు తల్లి కస్తూరి ప్రేమభాయ్ (90) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు ఏదునూరి వీరన్న, ఉడుగుల భాగ్యలక్ష్మి, కేమిడి యాదగిరి, ఎడ్ల రాజు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, రవీందర్‌రెడ్డి, కారపురి చంద్రయ్య, జంపయ్య, బెజ్జం ఆంజనేయులు, నీలం మోహన్, క్యాత రవి, రామచంద్రం, సేవెల్లి సంపత్, చౌదరపల్లి శేఖర్, జర్నలిస్టులు బంద రవీందర్, మురళి, సిద్ధులు, రేగు యాదగిరి, వెంకన్న, జానకి రాములు, రంజిత్, మల్లేశ్ ఉన్నారు.

తెలంగాణ కళాకారుల వేదిక జిల్లా కమిటీ ఎన్నిక

జనగామ చౌరస్తా, మార్చి 28 : తెలంగాణ కళాకారుల వేదిక జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా గొలుసుల ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా బుదారపు వినోద్, గడ్డం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కడారి శ్రీను, సహాయ కార్యదర్శులుగా నల్ల ఆంజనేయులు, నర్సింగ యాదయ్య, దామోర లావణ్య, రమేశ్ నాయక్, కోశాధికారిగా దాసరి మల్లేశ్, ప్రచార కార్యదర్శులుగా లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అంబాల శ్రీనివాస్ గౌడ్, కొదిరిపాక మ్యూజిక్ ఆనంద్, మసురం రాజేంద్ర ప్రసాద్, ఉప్పల కిరణ్ కుమార్, డీ శ్రీదేవి, మల్లేశ్ డ్యాన్సర్ (సన్నీ) ఎన్నికయ్యారు. వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల అయిలన్న, రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ భైరాగి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో జీ కృష్ణ, చిలుమోజు సాయికిరణ్, విష్ణు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

మాట్లాడుతున్న ఎస్సై రామ్‌చరణ్

జఫర్‌గఢ్, మార్చి 28 : సైబర్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాల నియంత్రణపై వీహోఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రక రకాల పద్ధతుల్లో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మొబైల్ ఫోన్లలో పోలీసులమని, లక్కీ డ్రా గెలిచారని, సులభంగా డబ్బు సంపాదించవచ్చని ప్రలోభాలకు గురి చేస్తారని ఆయన వివరించారు. ఇలాంటి ఫోన్ కాల్స్, యాప్ పట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం నిర్మల, ఏపీఎం రవీందర్, సీసీలు శ్రీనివాస్, సోమయ్య, ప్రవీణ్, రాధిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I **KOMPELLI NIHARIKA** (New Name) Resident of H.No: 3-142, Bayyaram (V &Mdl) Mahabububad Dist-507211, Telangana. T.G. Have changed my name from **PAKHALA NIHARIKA D/o RAVI W/o KOMPELLI BHARATH,** to **KOMPELLI NIHARIKA** for all purposes.

CHANGE OF NAME

I, **MADDELA JAYAPRAKASH**, S/o. **MADDELA SHANKAR RAO**, Aged 45 years, , R/o. H.No. 2-8-14, GMR Amrit, Flat No. 101, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist. My son name Changed from **MADDELA ROHAN** S/o **MADDELA JAYAPRAKASH** to **MADDELA THAMAN** S/o **MADDELA JAYAPRAKASH.** for all purposes.

CHANGE OF NAME

★ I, **MANCHANA RANI** W/o **MANCHANA CHANDRAKANTH,**(OLD NAME) R/o H.no.8-9-174, OPP:Jubliee Society Apartments. Station Road Warangal, PolavariStreet, Warangal, Dist: Warangal Urban, Telangana : 506002, have changed my name as **MANCHANA SWARUPA RANI** W/O **MANCHANA CHANDRAKANTH** (NEW NAME) for all purposes.

NTW-17545

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రఘునాథపల్లిలో ముస్లింలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, మార్చి 28 (నమస్తే తెలంగాణ) : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కామాక్షి పంక్షన్‌హాల్‌లో జనగామ ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నెలరోజుల ఉపవాస దీక్షలో నిష్టను పాటిస్తారని అన్నారు. రంజాన్ పండుగ ముస్లిం సోదరుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ ఇఫ్తార్ విందు నిర్వాహకులను ఆయన అభినందించారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఈనెల 31న రంజాన్ పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే పల్లా ఆకాంక్షించారు.

కామారెడ్డి గూడెంలో ..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని కామారెడ్డిగూడెంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ గులాం రసూల్- జాకీర్ సోదరులు శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి హాజరై మాట్లాడారు. ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని కేఎన్ఎస్ గార్డెన్స్‌లో శుక్రవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువాసిని హాజరై ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఏసీపీ భీం శర్మ, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపల్లి, లింగాల ఘనపురం తహసీల్దార్లు ఎండీ మోసిన్, పోతిరెడ్డి రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ ఐ శరత్ చంద్ర, నాయకులు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, ఎండీ బాష్మియా, తోటకూరి రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మత సామరస్యానికి ప్రతిక రంజాన్ అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని మసీదుల ప్రహరీ గోడలకు నిధులు మంజూరు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అవుల రాములు, ఎంపీవో రవీందర్, ఆర్ఐ రాకేశ్, ముస్లిం మత పెద్దలు ఎండీ వహీద్, మదార్, యాకూబ్, ఇమామ్, సలాం, పాలకుర్తి మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, నల్ల శ్రీరాం, ధరావత్ సురేశ్, కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అండతో గిరిజనులపై పెత్తందార్ల దాడి

మాట్లాడుతున్న బీహెచ్‌పీఎస్ నేత బానోత్ మహేందర్‌నాయక్

పాలకుర్తి, మార్చి 28: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి అండదండలతోనే పాలకుర్తి నియోజక వర్గంలో పెత్తందార్లు గిరిజనులపై దాడులు చేస్తున్నారని బంజారా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బానోత్ మహేందర్‌నాయక్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గిరిజన సంఘాల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గానికి చెందిన బానోత్ చత్రూనాయక్ 17 ఏళ్ల క్రితం పాలకుర్తిలో 316 గజాల స్థలం కొనుగోలు చేశాడని తెలిపారు. ఆగ్రవర్ణాలకు చెందిన కొంత మంది ఈ భూమి తమదేనని తిరగబడుతున్నారని ఆయన ఆరోపించారు. గిరిజనుడైన చత్రూనాయక్ రెండు నెలల క్రితం పోలీస్‌స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ఎర్రబెల్లి రాఘవరావు ప్రోద్బలంతో వెలమ కులస్తులు చత్రూనాయక్‌పై దాడి చేశారని తెలిపారు. యాకాంతారావు గతంలో మేకలతండాకు చెందిన లకావత్ శ్రీను నాయక్‌పై దాడికి పాల్పడగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని వివరించారు. పోలీసులు యాకాంతారావు, రాఘవరావులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బానోత్ చత్రూనాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ధరావత్ యాకూబ్ నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ మహేందర్‌నాయక్, రమేశ్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, అంజన్న, భూక్యా సురేశ్, ఆంజన్న పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సృజన్‌కుమార్

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : ఎస్సై

దేవరుప్పుల, మార్చి 28: బాటసారులు, ప్రయాణికుల కోసం యువత చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. శుక్రవారం జనగామ- సూర్యాపేట రోడ్డుపై మడిపడిగ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సృజన్‌కుమార్ మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చడానికి యువత చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. యూత్ నాయకులు కడకంటి సోమన్న, సతీశ్, అంబదాస్ మాట్లాడుతూ తాము స్వయంగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సోమరాజ్, దిలీప్, సురేశ్, శోభన్ పాల్గొన్నారు

సదాశివపేటలో

ఇసుక ట్రాక్టర్ సీజ్

బచ్చన్నపేట, మార్చి 28 : మండలంలోని సదాశివపేటలో అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై హమీద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నక్కవానిగూడేనికి చెందిన పంబాల నాగరాజు ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేసి సదాశివపేట వద్ద సీజ్ చేశారు. నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలను ప్రతిఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనప్పటికీ చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

లకావత్ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే భూమి పూజ

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, మార్చి 28: మండలంలోని లకావత్ తండా గ్రామపంచాయతీకి 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గానికి మూడు వేల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులందరికీ ప్రాధాన్యతాక్రమంలో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ నారాయణ నాయక్, నల్ల శ్రీరాం, సురేశ్‌బాబు, రాంచందర్ నాయక్, కూర్నాల రవి పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని నీలిబండ తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైలట్ గ్రామంలో మొదటి విడుతలో 46 మంది లబ్ధిదారులను గుర్తించామని తెలిపారు. ప్రజలకిచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఎండుతున్న పంటలు

రామేశ్వరంలో ఎండిన పంటను పరిశీలిస్తున్న నాయకులు

దేవరుప్పుల, మార్చి 28: యాసంగిలో పంటలకు సాగునీరందక ఎండిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎండిన వరి పంటను శుక్రవారం ఆయన పరిశీలించారు. రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేకపోవడం, దేవాదుల, శ్రీరాంసాగర్ జలాలను తీసుకురావాలనే తలంపు లేకపోవడంతోనే ఇలాంటి సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. శాసన సభలో రైతు సమస్యలపై ఎమ్మెల్యే ఎన్నడూ మాట్లాడలేదన్నారు. పంట నష్టానికి ఆమె బాధ్యత వహించాలని, ప్రభుత్వం నుంచి రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇప్పించాలని రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులు బాగాల నవీన్‌రెడ్డి, పల్లెకు మార్, పులిగిల్ల ఉపేందర్, ధరావత్ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, నాయకులు నర్సింహచారి, నూకల నవీన్, బస్వ భాస్కర్, అయిలయ్య, అన్వేష్ పాల్గొన్నారు

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని రామేశ్వరం ఎండిపోయిన పంటలను బీజేపీ నాయకులు పరిశీలించారు. రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వ్యవసాయంపై, రైతుల సమస్యలపై అవగాహన లేదన్నారు. సరైన సమయంలో సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. దీంతో రైతులు పంటలు నష్టపోయారని ఆయన వివరించారు. రైతులకు పరిహారం ఇచ్చే వరకూ తాము పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, మార్చి 28 : జనగామ పట్టణంలోని బాణాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైవే బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 63 రోజులకు చేరాయి. శుక్రవారం దీక్షలకు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లవ కుమార్, సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో రోడ్డు మూసేసి, సుమారు పది వేల ప్రజలకు ఉపయోగపడే అండర్ పాస్ ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదన్నారు. బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు జరగకపోతే అక్కడి ప్రాంత ప్రజలతో పాటు ఆ మార్గంలో ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలందరూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వెంటనే స్పందించి అక్కడ అండర్ పాస్ నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ

ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

చిల్పూరు,మార్చి 28 : మండలంలోని చిన్నపెండ్యాల శివారులోని బ్రిడ్జి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారిపై మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాకర్‌ను హైదరాబాద్ నుంచి హనుమకొండ వైపు వస్తున్న లారీ చిన్నపెండ్యాల శివారులోని బ్రిడ్జి వద్ద ఢీకొంది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ బొద్దు రాజు, లారీ డ్రైవర్ షేక్ మన్సూర్‌ఆలీకి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులకు మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ ఆర్ వీరన్న, రఘోత్తం, 108 సిబ్బంది హరికిషన్,రమేశ్ ఉన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి గోపి

బచ్చన్నపేట, మార్చి 28 : గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని అన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.5 వేల కోట్లు కేటాయించాలన్నారు. కానీ రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికులకు కేవలం 68 కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 12 కోట్ల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం విడుదల చేయడం లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు బాల్నె వెంకటమల్లయ్య మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 20న కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య, వెంకటయ్య, వెంకటేశ్‌గౌడ్, అంజయ్య, బలరాములు, శ్రీనివాస్, ప్రశాంత్, బత్తిని రాజు, ముసిని వెంకటేశ్, శ్రీరాములు, కోల రాములు ఉప్పలయ్య, చంద్రయ్య, కనుకయ్య, రాజు, ఆంజనేయులు, దయాకర్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో సన్నాహక సమావేశం

జనగామ చౌరస్తా, 28 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శనివారం ఉదయం 11 గంటలకు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ నేతృత్వంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్సీడీడీ విక్రమ్ తెలిపారు. జిల్లాలోని అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో పాటు అన్ని దళిత సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు.

ప్రొఫెసర్ ఆంజనేయులును సన్మానిస్తున్న విజయ్ పాల్‌రెడ్డి

ఇంజినీరింగ్ విద్యార్థుల సేవలు ఎంతో అవసరం

జనగామ రూరల్, మార్చి 28 : సమాజానికి ఇంజినీరింగ్ విద్యార్థుల సేవలు ఎంతో అవసరమని నిట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన వరల్డ్ ఇంజినీరింగ్ డే ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్‌ను పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఏవీ గిరిధర్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థులకు గల ఆవకాశాలు, పురోగతికి సహకారాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డీ విజయ్‌పాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీజ, యాకూబ్, సంతోష కుమారి పాల్గొన్నారు.

విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, మార్చి 28 : జనగామ పట్టణ స్వర్ణకార సంఘం భవనంలో శుక్రవారం విశ్వబ్రాహ్మణ సిద్ధాంతి శ్రీ రాళ్లబండి లంకేశ్వరాచార్యులు రూపొందించిన నూతన స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు పండితుడు పానుగంటి రామమూర్తి మాట్లాడుతూ ఉగాది నూతన సంవత్సరం పంచాంగం విశిష్టత, గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రామేశ్వరాచారి, జక్కోజు శ్రీనివాస్, వలబోజు చక్రపాణి, చెన్నోజు ఆంజనేయులు, రాము, శంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్, పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం తెలుగు సంవత్సరాది ఉగాది క్యాలెండర్‌ను త్రైత సిద్ధాంతం సంస్థ రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను పలువురు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్ ఆఫీసులో డీటీ ఫణికిశోర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై హమీద్ క్యాలెండర్లను అవి